చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

# ఐలమ్మ చరిత్ర స్ఫూర్తిదాయకం

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 26 : వీరనారి చాకలి ఐలమ్మ చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకమని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహావిష్కరణ వేడుకలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ భూస్వామ్య పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి, వరంగల్ గడ్డపై మహిళా శక్తిని సమాజానికి చాటి చెప్పిన గొప్ప పోరాట యోధురాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఐలమ్మ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని రజక కులస్తులు కోరారన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని స్థలంలో తెలంగాణ తల్లి, అమర జవానుల స్తూపం ఇక్కడే ఉండడంతో ఈ ప్రదేశానికి ప్రత్యేకత సంతరించుకుందని భావించి వెంటనే సింగరేణి జీఎంతో మాట్లాడి ఐలమ్మ విగ్రహానికి స్థలం ఇప్పించానన్నారు. జిల్లా కేంద్రంలో అన్ని కులాలను గౌరవిస్తూ, కుల సంఘాలకు భవనాలు ఉండాలనే లక్ష్యంతో గతంలో ఉన్న కలెక్టర్‌తో మాట్లాడి భవనాల నిర్మాణం కోసం స్థలం, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం కుల సంఘాలకు కేటాయించిన ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు కేటాయించాలని కోరారు.

**బీఆర్ఎస్ హయాంలోనే విగ్రహ ఏర్పాటుకు మోక్షం**
**రజక సంఘం నాయకులు**

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ హయాంలోని మోక్షం కలిగిందని రజక సంక్షేమ సంఘం నాయకులు ముంజంపల్లి మురళీధర్, క్యాతరాజు సాంబమూర్తి అన్నారు. ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డి ఉన్న సమయంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తామంతా కోరామన్నారు. వెంటనే స్పందించి 50 గజాల స్థలాన్ని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కేటాయించి, పట్టా కూడా ఇచ్చారన్నారు. అంతేకాకుండా విగ్రహ ఏర్పాటుకు నిధులు కూడా కేటాయించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు కళ్లెపు రఘుపతిరావు, జాగర అజయ్ యాదవ్, సింగనవేని చిరంజీవి, కరీం, సదానందం, రమేశ్, రఘు, తిరుపతి, యుగేంధ్రాచారి, ముత్తు, ప్రేమ్ కుమార్, లచ్చన్న, దుండ్ర కుమార్ యాదవ్, గురిజాల శ్రీనివాస్, పిల్లి వేణు, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్

గణపురం : నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్యాల : నైన్‌పాకలో జయంతి వేడుకలు

మహదేవపూర్ : నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో జయంతి వేడుకలు
- హాజరైన ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్లు రాహుల్ శర్మ, దివాకర
- రజక సంఘం, ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలకు పూలమాలలు
- భూపాలపల్లిలో విగ్రహావిష్కరణ

ములుగు రూరల్ : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, రజక సంఘం నాయకులు

భూపాలపల్లి రూరల్ : నివాళులర్పిస్తున్న ఎస్పీ

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర అన్నారు. గురువారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఐలమ్మ జయంతి వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రజక సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూపాలపల్లి జిల్లా రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ ఆవిష్కరించారు. నేటి యువత, మహిళలు ఐలమ్మ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ అభివృద్ధి శాఖ అధికారి శైలజ, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, రజక సంఘం నాయకులు క్యాతరాజు సాంబమూర్తి, ముంజంపల్లి మురళీధర్, పైడిపల్లి రమేశ్, వైనాల శోభన్ పాల్గొన్నారు. ములుగు సంక్షేమ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్ దివాకర ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్‌రెడ్డి, డీపీఆర్వో రఫిక్, ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య, రజక సంఘం నాయకులు నేరెళ్ల శంకర్, పరికిరాల రవి, మహేందర్, నగరపు రమేశ్, పావురాల భిక్షపతి, సంగ రంజిత్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూపాలపల్లి ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

కాటారం: నివాళులర్పిస్తున్న రజకులు

మల్హర్ : నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

టేకుమట్ల : జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

మంగపేట : నివాళులర్పిస్తున్న రజకులు

తాడ్వాయి: పూలమాల వేస్తున్న తహసీల్దార్

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎంఈవో

విజేతలతో ఉపాధ్యాయులు

గోవిందరావుపేట, సెప్టెంబర్ 26 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈవో గొంది దివాకర్ అన్నారు. మండలంలోని కర్లపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గురువారం క్రీడోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక హెచ్‌ఎం గంగూనాయక్ అధ్యక్షత వహించగా ఎంఈవో దివాకర్ హాజరై మాట్లాడారు. క్రీడల్లో తాడ్వాయి, గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు మండలాల్లోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు చెందిన 14పాఠశాలల విద్యార్థులు సుమారు 600మంది పాల్గొన్నారు. గెలుపొందిన జట్లకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ములుగు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, గేమ్స్ సెక్రటరీ సమ్మయ్య, సీనియర్ పీడీలు శరత్, నారాయణ, పీఈటీ లు సతీశ్, రాజు, రాంచందర్, నారాయణ, రవి, కృష్ణ, కృష్ణమూర్తి,ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, చందర్‌సింగ్, వార్డెన్ మల్లయ్య పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయాలి

ఏటూరునాగారం, సెప్టెంబర్ 26 : ఏటూరునాగారానికి బస్‌డిపో మంజూరైన నేపథ్యంలో తక్షణమే ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఆర్ఎం విజయభానును బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాడి రామరాజు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఆర్ఎంను కలిసి బస్ డిపో ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఏపీలకు రవాణా సౌకర్యం మెరుగవుతుందన్నారు. మంత్రి సీతక్క బస్‌డిపో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని, అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు సహకరించాలని కోరారు. బస్‌డిపో నిర్మాణంలో జాప్యం జరిగితే నిరాహార దీక్ష చేస్తామన్నారు. ఆయన వెంట కన్నాయిగూడెం నాయకుడు సమ్మయ్య, అనిల్ ఉన్నారు.

VAAGDEVI PHARMACY COLLEGE
BOLLIKUNTA, WARANGAL - 506005
(AUTONOMOUS)
(Approved by PCI, Affiliated to JNTU, Hyderabad)
Mobile No. 7799096969 & 8886536969

NOTIFICATION FOR
B.PHARMACY, M.PHARMACY & PHARM.D.
B-CATEGORY SEATS FOR THE ACADEMIC YEAR 2024-25

Applications are invited from eligible candidate for the following courses under category B seats for the academic year 2024-25.

| Courses Offered | | College Code |
|---|---|---|
| B.Pharmacy | M.Pharm Pharmaceutical Analysis | VGPC |
| Pharm D. | M.Pharm Regulatory Affairs | |
| M.Pharm Pharmaceutics | M.Pharm Pharmacology | |

Applications can be obtained from the college on all working days between 10 AM to 5 PM Filled in applications shall be submitted on or before 05-10-2024. Admissions will be made as per the guidelines issued by the Government of Telangana & JNTUH from time to time.

Sd/- Ch. Devender Reddy
Secretary & Correspondent
Date : 26-09-2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

## టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక

ములుగురూరల్, సెప్టెంబర్ 26 : జాతీయ స్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు ఏటూరునాగారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి డీ శమంత్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అంకయ్య తెలిపారు. గురువారం మల్లంపల్లిలోని గురుకులంలో విద్యార్థి శమంత్‌ను అభినందించారు. ఈ నెల 30వ తేదీ నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు జమ్మూకాశ్మీర్‌లోని గాంధీనగర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొంటాడని తెలిపారు. వైస్‌ప్రిన్సిపాల్స్ వాసుదేవ్, రహీమ్‌పాషా, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శోభన్‌బాబు, పీడీ శ్రీధర్, పీఈటీ ప్రశాంత్ ఉన్నారు.

**జాకారం విద్యార్థుల ఎంపిక**

జాకారం సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన దుర్గం రమణ, దుర్గం సాత్విక్‌లు జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. వీరు సైతం జమ్మూకాశ్మీర్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

## ఎంఈవోగా ప్రభాకర్ బాధ్యతల స్వీకరణ

వెంకటాపూర్, సెప్టెంబర్ 26 : మండల విద్యాశాఖ అధికారిగా తాళ్లపల్లి ప్రభాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయనను తన కార్యాలయంలో హెచ్‌ఎంలు, సీనియర్ ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే ప్రమోషన్‌ను వర్తింపజేయాలి

ములుగురూరల్, సెప్టెంబర్ 26 : లెఫ్ట్ ఓవర్ ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు కామన్ జాయినింగ్ తేదీని జూన్ 19గా పరిగణిస్తూ ఒక ఉపాధ్యాయుడికి ఒక ప్రమోషన్ వచ్చేలా ఉండే సాఫ్ట్‌వేర్ ఉపయోగించినట్లయితే ఉపాధ్యాయుల ప్రమోషన్‌ల విధానంలో న్యాయం జరుగుతుందని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి గురువారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల ప్రమోషన్‌ల విధానంలో మ్యానువల్ కౌన్సెలింగ్ కాకుండా వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ప్రమోషన్ ఇవ్వడం వలన ఒక ఉపాధ్యాయుడికి రెండు, మూడు సబ్జెక్టులలో ప్రమోషన్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఒక ఉపాధ్యాయుడికి ఒక ప్రమోషన్ వచ్చేలా సాఫ్ట్‌వేర్ ఉపయోగించినట్లయితే ఈ అన్యాయం జరుగకుండా ఉండేదన్నారు.

## ఏకాగ్రత పెంచుకొని చదువులో రాణించాలి

మంగపేట, సెప్టెంబర్ 26 : విద్యార్థులు ఏకాగ్రత పెంచుకొని చదువులో రాణించాలని ఏకం ఫౌండేషన్ బాధ్యుడు శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. జ్వాలా చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో గురువారం స్థానిక ఎక్కటి సరోజినీశేషారెడ్డి జూనియర్ కాలేజీ విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. అనంతరం సామూహిక ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్, అధ్యాపక బృందం రజిత, సంతోష్‌కుమార్, జ్యోతిర్మయి, రేణుక, అనిల్, లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి'

మహదేవపూర్, సెప్టెంబర్ 26 : సుప్రీం కోర్టును ధిక్కరించేలా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కించపరిచేలా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలైప్పటి నుంచి మాలలు అట్రాసిటీ కేసులు పెట్టలేదని, కేవలం ఒక వర్గం మాత్రమే కేసులు పెట్టిందని ఎమ్మెల్యే అనడం సరికాదన్నారు. నాగరాజు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. అలాగే ఆయనపై కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వాహనాల తనిఖీ

వెంకటాపూర్, సెప్టెంబర్ 26 : తాళ్లపాడు సెంటర్‌లో గురువారం సాయంత్రం ట్రైనీ ఎస్సై మహేశ్ వాహనాల తనిఖీ చేపట్టారు. సంబంధిత పత్రాలను పరిశీలించి లేని వారికి జరిమానా విధించారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించి సొంత పూచీకత్తుపై వదిలేశారు.

## ఉపాధ్యాయ జేఏసీతో పీవో చర్చలు

ఉపాధ్యాయ జేఏసీ నాయకులతో మాట్లాడుతున్న పీవో

ఏటూరునాగారం, సెప్టెంబర్ 26 : గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ జేఏసీ నాయకులతో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా గురువారం రాత్రి పదోన్నతులు, బదిలీల కౌన్సెలింగ్‌పై చర్చించారు. మూడు నెలలుగా జరుగుతున్న జాప్యంపై ఉపాధ్యాయ సంఘాల నాయకులు పీవోకు వివరించారు. ఇదే అంశంపై ఈనెల 28న ఉపాధ్యాయ జేఏసీ నాయకులు ధర్నాకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. పెండింగ్‌లో ఉన్న ఈ విషయంపై ఐటీడీఏలో జేఏసీ నాయకులతో పీవో చర్చలు జరిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని పదోన్నతులు, బదిలీల అంశం చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. అయితే ప్రమోషన్లలో 70:30 నిష్పత్తికి సంబంధించి కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా లేఖ రాస్తున్నట్లు పీవో తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలకు వ్యతిరేకంగా సర్దుబాటు కోసం అప్పీల్‌లో ఉన్న తొమ్మిది కేసులకు సంబంధించి డీడీ కార్యాలయ సిబ్బంది కమిషనర్ కార్యాలయానికి వెళ్లే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఏకో ఉపాధ్యాయ పాఠశాలలకు ప్రత్యామ్నాయాల కోసం జాబితా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ డీడీ పోచం ఎక్కువ కాలం మెడికల్ లీవ్‌లో ఉన్నందున హనుమకొండ డీడీ ప్రేమకళను ఇన్‌చార్జిగా నియమించినట్లు పీవో చెప్పారు. సమావేశంలో డీడీలు ప్రేమకళ, సౌజన్య, ఏటీడీవో దేశీరాం, క్షేత్రయ్య, సీసీడీవో సుగుణ, ఏసీఎంవోలు రవీందర్, శ్రీరాములు, ఉపాధ్యాయ జేఏసీ నాయకులు సమ్మారావు, పాడెం కృష్ణప్రసాద్, సంతోష్, రాజు, శ్రావణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఈఈఎన్‌సీతో పీవో చర్చలు**

ఐటీడీఏలోని ఇంజినీరింగ్ సమస్యలపై గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ విభాగం చీఫ్ ఇంజినీర్ శంకరయ్య పీవో చిత్రమిశ్రాతో గురువారం రాత్రి చర్చించారు. ఐటీడీఏలోని ఇంజినీరింగ్ విభాగానికి కేటాయించిన పనుల మంజూరు, గ్రౌండింగ్‌పై చర్చించారు. సాంకేతిక సమస్యల వల్ల పనులు ప్రారంభం కాలేదని, ఆ పనులు త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చూడాలని ఈఎన్‌సీని పీవో కోరారు. చర్చల్లో ఈఈవీరభద్రం పాల్గొన్నారు.

## సమగ్ర నివేదికను అందించండి

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 26 : భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సిఫార్సుల మేరకు పట్టణం నుంచి 15 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామాలతో కూడిన మ్యాప్ తయారు చేసి సమగ్ర నివేదిక అందజేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఐడీవోసీ కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజల అభిప్రాయ సేకరణ చేపడుతున్నామన్నారు. మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని, అధికారులు మూడు రోజుల్లో పూర్తి స్థాయి నివేదికలు తయారు చేసి అందించాలన్నారు. సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, టీపీవో సునీల్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ చేయూత

ఏటూరునాగారం, సెప్టెంబర్ 26 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు మృతుల కుటుంబాలను గురువారం పరామర్శించారు. మండలంలోని గోగుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారుడు యాలం రాంబాబు, కొండాయికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అట్టం నాగరాజు ఇటీవల మృతి చెందారు. వారి కటుంబాలను పరామర్శించి రూ.21వేలు, రూ.15 వేల చొప్పున నగదు, ఒక క్వింటా బియ్యం గడదాసు సునీల్‌కుమార్, నాయకుడు కాకులమర్రి ప్రదీప్‌రావు అందించారు. కార్యక్రమంలో నాయకులు తాడూరి రఘు, ధన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, ఖలీల్, పాయం రాకేశ్, కాకా వెంకటేశ్వర్లు, తుమ్మల రాంరెడ్డి, బత్తుల సుమన్, ఏనుగుల ఐలయ్య, ఈసం సారయ్య, పెంచికల లక్ష్మీనారాయణ, సమ్మిరెడ్డి, అశోక్, బీరెడ్డి నర్సింహారెడ్డి, ఆడెపు వెంకటేశ్, దాసరి రాజు, వావిలాల ముత్తయ్య, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, మందపల్లి చంద్రం, సాగర్, బాసాని శేఖర్, మాదిరి రాంబాబు, ముస్తాఫా, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## యువజనోత్సవాలను విజయవంతం చేయాలి

**కలెక్టర్ టీఎస్ దివాకర**


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, సెప్టెంబర్ 26 : యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించే జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో యువత పాల్గొనాలని కలెక్టర్ టీఎస్ దివాకర పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. జానపద నృత్య, పాట బృందాలతోపాటు పది అంశాలలో నిర్వహించే పోటీలలో పాల్గొని బహుమతులు పొందాలని కలెక్టర్ చెప్పారు.

**వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలి**

అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ దివాకర పిలుపునిచ్చారు. గురువారం తన చాంబర్‌లో వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలోని వృద్ధాశ్రమాలలో వయోవృద్ధులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతామన్నారు. వృద్ధులు పాల్గొని మానసికోల్లాసం పొందాలని కోరారు. వయోవృద్ధుల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారి శిరీష, రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాల్లో ప్రజలు విస్తృతగా పాల్గొంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ పాఠశాలలో గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగడి స్థలాన్ని సందర్శించి షెడ్‌లను ఉపయోగంలోకి తీసుకురావాలని కార్యదర్శి పోలు రాజుకు సూచించారు. గురువారం నిర్వహించే అంగడి రోడ్డుపై జరుపడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతాయని, అంగడి స్థలంలో అదనంగా షెడ్ల నిర్మాణం చేపడుతామన్నారు. అదనపు కలెక్టర్ సంపత్‌రావు, హెచ్‌ఎం తిరుపతి, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

## 'అమ్మ కోసం' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

**భూపాలపల్లి డీఎంహెచ్‌వో మధుసూదన్**

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 26: జిల్లాలో పని చేస్తున్న ఏఎన్‌ఎంలు అమ్మ కోసం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏఎన్‌ఎంలతో సమావేశం ఏర్పాటు చేసి అమ్మకోసం యాప్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ యాప్ ద్వారా హైరిస్క్ గర్భిణుల మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ తెలియజేయనున్నట్లు చెప్పారు. ప్రతి 20 రోజులకు ఒకసారి ఈ యాప్ ద్వారా వివరాలు ఇవ్వాలని, ప్రమాదకర పరిస్థితుల నుంచి గర్భిణులను ఎలా రక్షించాలి అనే పద్ధతులను తెలియజేయనున్నట్లు చెప్పారు. యాప్ ట్రైనింగ్ డాక్టర్ రోహిణి, డాక్టర్ మౌనిక, పీవోఎంసీహెచ్ డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## నేలవాలిన మూడు వేల చెట్ల సర్వే

తాడ్వాయి, సెప్టెంబర్ 26 : మేడారం అడవుల్లో గత నెల 31న గాలివాన సృష్టించిన బీభత్సంలో నేలవాలిన సుమారు మూడువేల చెట్లను గురువారం సర్వే నిర్వహించినట్లు రేంజ్ అధికారి కృష్ణవేణి తెలిపారు. సుమారు ఐదువందల ఎకరాల అడవిలో చెట్లు నేలవాలగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు సర్వేలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అన్ని రేంజ్ కార్యాలయాల నుంచి సిబ్బందిని పిలిపించి సర్వేను త్వరతగతిన పూర్తి చేసేందుకు డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్ చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు సుమారు 300ఎకరాల్లో నష్టంపై అంచనా వేశామని, మరో వారం రోజుల్లో సర్వేను పూర్తి చేసి జరిగిన నష్టాన్ని ప్రకటించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మహదేవపూర్, సెప్టెంబర్ 26 : జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పారాలీగల్ వలంటీర్ చీర్లవంచ రజని అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం, జీపీ కార్యాలయ ఆవరణలో లోక్ అదాలత్‌పై తహసీల్దార్ ప్రహ్లద్ రాథోడ్, డీటీ కృష్ణ, అధికారులు, పీఎల్‌వీలు సందీప్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్‌తో కలిసి ఆమె ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి కల్పన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగపేట జర్నలిస్టుల సంఘం కమిటీ ఎన్నిక

మంగపేట, సెప్టెంబర్ 26 : మంగపేట జర్నలిస్టుల సంఘం కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మగడ్డ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఇప్పలపల్లి రమేశ్, వడ్లకొండ శ్రీనివాస్, అక్కపెల్లి రాజేశ్, పల్లపు రమేశ్‌లను ఎన్నుకున్నారు.

## బలమైన ఆహారం తీసుకోవాలి

ఏటూరునాగారం, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంటు ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సీడీపీవో ప్రేమలత మాట్లాడుతూ గర్భిణులు బలమైన ఆహారం తీసుకున్నపుడే ఆరోగ్యమైన శిశువుకు జన్మనిస్తారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుక, ఎంపవర్‌మెంటు సెల్ కన్వీనర్ ఫాతిమా, అధ్యాపకులు నవీన్, వెంకటయ్య, జ్యోతి, జీవ వేణి, సుమలత, భావన పాల్గొన్నారు.

## గోదావరి తీరంలో డస్ట్ బిన్లు ఏర్పాటు

కాళేశ్వరం, సెప్టెంబర్ 26 : దేవాదాయ, ధర్మదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు గురువారం కాళేశ్వరం గోదావరి పుష్కర ఘాట్ వద్ద చెత్త సేకరణ డ్రమ్ములు ఏర్పాటు చేశారు. అలాగే పంచాయతీ కార్యాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించగా ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. కార్యక్రమాల్లో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్, కారోబార్ సాయికిరణ్, వర్తక వ్యాపార సంఘం అధ్యక్షుడు గందెశ్రీ మధుసూదన్, రేణికుంట్ల శ్రీనివాస్, శనిగరం శ్రీనివాస్, మాచర్ల అరుణ్, సత్యనారాయణ, సందీప్, మహేశ్వర్‌రెడ్డి, గణపతి, ఇమ్రాన్, వ్యాపారులు శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య, చిన్నాల శ్రీనివాస్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో కార్యదర్శుల నిరసన

కాటారం / మహదేవపూర్, సెప్టెంబర్ 26 : నలుగొండ జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్‌ను నిరసిస్తూ గురువారం కాటారం, మహదేవపూర్ మండలాల్లో కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఆయా మండల పరిషత్ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. వెంటనే వారిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాటారం మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అరికెల శంకరయ్య కార్యదర్శులు షగీర్ ఖాన్, ఉమాదేవి, లక్ష్మి, పందిరి శ్రీనివాస్, శివకుమార్, దరిపెల్లి సురేశ్, రాజశేఖర్, నవ్య, జ్యోస్న, వంశీకృష్ణ, కుమారస్వామి, మహదేవపూర్ కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, అంజలిరెడ్డి, మహేశ్, గాయత్రి, కల్పన, ఇందిర పాల్గొన్నారు.

## బొమ్మాపూర్‌లో భూ సేకరణపై సర్వే షురూ..

మహదేవపూర్, సెప్టెంబర్ 26 : మందిరం చెరువు నుంచి పంట పొలాలకు నీరందించేందుకు చేపట్టనున్న కాల్వల నిర్మాణానికి గురువారం బొమ్మాపూర్‌లో తహసీల్దార్ ప్రహ్లద్‌రాథోడ్ ఆధ్వర్యంలో భూ సేకరణ సర్వే నిర్వహించారు. 14మంది రైతులు, సుమారు 8 ఎకరాల్లో సర్వే చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. సర్వేకు రైతులంతా సహరించాలన్నారు. సర్వేయర్లు, అధికారులు పాల్గొన్నారు.

## జీపీ సిబ్బందికి సేఫ్టీ కిట్లు పంపిణీ

మల్హర్, సెప్టెంబర్ 26 : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం తాడిచర్ల గ్రామ పంచాయతీ సిబ్బందికి డీఎల్‌పీవో వీరభద్రయ్య సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచే సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. జిల్లాలోని కార్యదర్శులు ప్రతి నెలా సిబ్బందికి సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలని సూచించారు. బతుకమ్మ, దసరా వేడుకులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంపీడీవో శ్యామ్‌సుందర్, కార్యదర్శి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరిపై వైల్డ్ లైఫ్ కేసు నమోదు

ములుగురూరల్, సెప్టెంబర్ 26 : ఇద్దరిపై గురువారం వైల్డ్ లైఫ్ యాక్టు కేసు నమోదు చేసినట్లు ములుగు ఎఫ్‌ఆర్వో డోలి శంకర్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని దేవగిరిపట్నంలో కరెంట్ తీగలు అమర్చి అడవి పందులను హతమార్చి కాలుస్తున్నట్లు సమాచారం అందిందని తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకోగా గ్రామానికి చెందిన కేలోత్ బాలు, భూక్యా సురేశ్‌లు అడవి పందులను కాలుస్తూ కనిపించగా వారిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది జానీ, శివకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడు మృతి

టేకుమట్ల, సెప్టెంబర్ 26 : మండలంలోని వెంకట్రావ్‌పల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పొన్నం మల్లయ్యగౌడ్ (నాగపల్లి మల్లయ్య)(65) గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మల్లయ్యగౌడ్ తోటి గీత కార్మికులతో తాటి చెట్లు పంచుకోవడానికి వనంలోకి వెళ్లాడు. అనంతరం అక్కడి నుంచి టేకుమట్లకు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి గ్రామానికి వెళ్తుండగా భూర్నపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో బైక్ అదుపుతప్పి కింద పడ్డాడు. తల వెనుకభాగం రోడ్డుకు బలంగా తగలడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని చిట్యాల ఆసుపత్రికి తరలించారు.

## నీటి వసతుల కల్పనకు కృషి చేయాలి

చిట్యాల, సెప్టెంబర్ 26 : గ్రామాల్లో నీటి వసతికి కృషి చేయాలని టేకుమట్ల ఎంపీడీవో అనిత అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో టేకుమట్ల, చిట్యాల మండలాల పరిధిలో మోటర్లు, చేతిపంపుల రిపేర్లు, లీకేజీలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మంచి నీరు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చిట్యాల ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీశ్‌కుమార్ పాల్గొన్నారు.